క్లుప్తంగా

రక్తదానం



రక్తదానం చేస్తున్న సన్యాసప్పలనాయుడు

విజయనగరం ఫోర్ట్: అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు ఓ యువకుడు. పట్టణంలోని ఓ ప్రైవేట ఆస్పత్రిలో కె. సీత అనే మహిళ చికిత్స పొందుతోంది. ఆమెకు అరుదైన ఓ నెగిటివ్ గ్రూపు రక్తం ఎక్కించాలని వైద్యులు చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్ సొసైటీని ఆశ్రయించగా.. చీపురుపల్లి మండలం జి.ములగాం గ్రామానికి చెందిన రెడ్‌క్రాస్ సభ్యుడు జి. సన్యాసప్పలనాయుడు రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌లో శుక్రవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతకు రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రసాదరావు, కార్యదర్శి సత్యం అభినందించారు.

పక్కాగా పారిశుధ్య నిర్వహణ



కార్మికుడికి స్ప్రేయర్‌ను అందజేస్తున్న చైర్‌పర్సన్ సరోజిని, చిక్కాల సాంబశివరావు, తదితరులు

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని చైర్‌పర్సన్ బంగారు సరోజిని సూచించారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో రూ. 2.10 లక్షలతో కొనుగోలు చేసిన పరికరాలను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు 12 పుష్ కార్టులు, రెండు స్ప్రేయర్లను కొనుగోలు చేశామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 'పంచ ప్రాణ ప్రతిజ్ఞ'

విజయనగరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'పంచ ప్రాణ ప్రతిజ్ఞ' కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ స్థాయిలో ఉన్నత విద్యాశాఖ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమాలు, జాతీయ జెండా విశిష్టతలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బలగ శుభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ



పదో నంబర్ సచివాలయం తనిఖీలో నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములనాయుడు

విజయనగరం: నగరంలోని పదో నంబర్ సచివాలయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, ఇంటింటి ఓటర్ జాబితా పరిశీలనపై ఆరా తీశారు. బీఎల్‌ఓలు ఓటర్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలన్నారు. బూత్ లెవెల్ అసిస్టెంట్లను అనుసంధానం చేసుకుని ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

పంటల బీమాపై అవగాహన

నెల్లిమర్ల రూరల్: మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలకు పంటల బీమా పథకాలు, ఈ పంట నమోదు ప్రక్రియపై శుక్రవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు కోటేశ్వరరావు డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా, ప్రధానమంత్రి పసల్ బీమా పథకాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఓ పూర్ణిమ, ఏఈఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సున్నావడ్డీతో డ్వాక్రా సంఘాలకు ఆసరా



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, తదితరులు

చీపురుపల్లి: స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీతో ఎంతో ఆసరాగా ఉంటుందని ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం డ్వాక్రా సంఘాలకు సున్నావడ్డీ నిధులు విడుదల చేసే కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలో 1679 సంఘాలకు రూ.2.32 కోట్లు నిధులు జమ అయినట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ మంగళగిరి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయం

● డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



30వ డివిజన్‌లో గడప గడపకు... కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



25వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

విజయనగరం: గడప గడపలోనూ ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల్లాంటి పథకాలు అమలు చేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 25, 19వ డివిజన్లలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీయడంతో పాటు నాలుగేళ్లలో ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నామని చెప్పడంతో కోలగట్ల ఆనందం వ్యక్తం చేశారు. అలాగే సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం 19వ డివిజన్ లంకాపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో పరిశ్రమల అభివృద్ధి సలహా మండలి డైరెక్టర్ ఎస్.బంగారునాయుడు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ కోలగట్ల కృష్ణారావు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో తండ్రిని మించిన తనయుడిగా జగన్ మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు లెంక వరలక్ష్మి, యడ్ల రాజేష్, బోడసింగి ఈశ్వరరావు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో...

నగరంలోని 30వ డివిజన్ బొబ్బాదిపేటలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు కోలగట్ల తమ్మన్నశెట్టి, డాక్టర్ వీఎస్ ప్రసాద్, తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కోలగట్ల తమ్మన్నశెట్టి, స్థానిక కార్పొరేటర్ తొగురోతు సంధ్యారాణి మాట్లాడుతూ, అవినీతి రహితంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణప్పదు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

వీరులను స్మరించుకోవాలి



మృతుడి ఫొటోకు పూలమాల వేస్తున్న లోగిశ రామకృష్ణ, తదితరులు

విజయనగరం ఫోర్ట్: ఎస్సీ రిజర్వేషన్ పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక చిన్నపల్లి వారి వీధిలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగంలో ఎస్సీలందరికీ ఒకే రకమైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని పొందుపరిస్తే.. అప్పట్లో అధికారంలో ఉన్న చంద్రబాబు మాలల రిజర్వేషన్లు తీసేశారన్నారు. దీంతో 1997 ఆగస్టు 11న చలో అసెంబ్లీకి మాలలు పిలుపునిస్తే చంద్రబాబు ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జీ చేయించడంతో పాటు కాల్పులు జరిపించిందన్నారు. ఈ కాల్పుల్లో నలుగురు మృతి చెందారని తెలిపారు. కార్యక్రమంలో పైడితల్లి, ఈశ్వరరావు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ సర్పంచ్ మృతి





సన్యాసమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, (ఇన్‌సెట్లో) జమ్ము సన్యాసమ్మ (ఫైల్)



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని గుషిణి పంచాయతీ సర్పంచ్ జమ్ము సన్యాసమ్మ(65) ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. బుధవారం ఆమెకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం విశాఖ అపోలోకు తరలించగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గ్రామానికి వెళ్లి సన్యాసమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. రైల్వే బోర్డు మెంబర్ అంబళ్ల శ్రీరాములనాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, రేగాన శ్రీను, తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

భక్తి,శ్రద్ధలతో సహస్ర కుంకుమార్చన





కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు (ఇన్‌సెట్లో) పూజలందుకుంటున్న అమ్మవారు

విజయనగరం టౌన్: పట్టణంలోని మయూరీ కూడలి వద్దనున్న సంతోషిమాత ఆలయంలో లలితా లక్ష సహస్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అలయ ప్రధానార్చకుడు రమేష్ తివారీ నేతృత్వంలో అమ్మవారికి వేకువజాము నుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

16న ద్విచక్ర వాహనానికి వేలం

నెల్లిమర్ల రూరల్: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం రవాణా కేసులో పట్టుబడిన ద్విచక్ర వాహనానికి ఈ నెల 16న వేలం నిర్వహించనున్నట్లు ఎస్సై నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10 గంటలకు వేలం ప్రారంభమవుతుందని.. ఆసక్తి గలవారు హాజరు కావాలని కోరారు.

మహిళా సంక్షేమానికి కృషి



డెంకాడ: సున్నావడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళలు

● నగర పంచాయతీ చైర్‌పర్సన్ సరోజిని

నెల్లిమర్ల రూరల్: మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ నిధుల జమ ప్రత్యక్ష ప్రసారాన్ని శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. నవరత్నాల్లో భాగంగా డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను తూ.చా తప్పకుండా నెరవేరుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ బాలాజీప్రసాద్, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.



వైఎస్సార్ సున్నా వడ్డీ నిధుల జమ కార్యక్రమాన్ని తిలకిస్తున్న చైర్‌పర్సన్ బంగారు సరోజినీ, తదితరులు

1378 సంఘాలకు రూ.2.20 కోట్లు

డెంకాడ: మండలంలోని 1378 పొదుపు సంఘాలకు చెందిన మహిళలకు సున్నావడ్డీ కింద రూ. 2. 20 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించిన సున్నా వడ్డీ మంజూరు కార్యక్రమాన్ని మండలంలోని మోపాడ ఆర్‌బీకేలో ఎంపీపీ, తదితరులు తిలకించారు. కార్యక్రమంలో డి.తాళ్లవలస సర్పంచ్ టి. త్రిమూర్తులు, మోపాడ, కొండరాజుపేట మాజీ సర్పంచ్‌లు బడ్డుకొండ రమేష్, సరగడ బంగారు రెడ్డి, ఏపీఎం రాజ్యలక్ష్మి, సీసీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో 'నా భూమి - నా దేశం'



నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో దేశభక్తి నినాదాలు చేస్తున్న చైర్‌పర్సన్ సరోజిని, తదితరులు

నెల్లిమర్ల రూరల్: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో నా భూమి – నా దేశం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కమిషనర్ బాలాజీప్రసాద్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, తదితరులు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి – నా దేశం పేరిట ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. దేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను ప్రతిఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత త్యాగవీరులను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ విశ్వేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చల్లవానితోటలో 'వసుదకు వందనం'



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఏపీఓ రత్నమాల

పూసపాటిరేగ: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా చల్లవానితోటలో 'వసుదకు వందనం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నా భూమి– నా దేశం.. నేలతల్లికి నమస్కారం.. వీరులకు వందనం పేరిట ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి ఏపీఓ బి. రత్నమాల మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్రం కోసం ఉద్యమంలో ప్రాణాలు త్యాగం చేసిన వీరులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దేశ భవిష్యత్ కోసం యువత ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పతివాడ వరలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ సుమతి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర దీపాలంకరణ



దీపాల కాంతుల శోభలో స్వామికి ఊంజల్ సేవ జరిపిస్తున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని అర్చకులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు వేకువజామున స్వామికి ప్రాతఃకాలార్చన, బాలభోగం నిర్వహించిన తరువాత తాత్కాలిక యాగశాలలో విశేష హోమాలు జరిపించారు. అనంతరం స్వామి వెండి మంటపం వద్ద నిత్య కల్యాణ వేడుకను కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకువెళ్లి సహస్ర దీపారాధన మంటపంపై ఉన్న ప్రత్యేక పల్లకిలో వేంజేపు చేశారు. అనంతరం సహస్ర దీపాలను వెలిగించి స్వామికి ఊంజల్ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సాయిరామాచార్యులు, నరసింహాచార్యులు, కిరణ్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరం



అవగాహన కల్పిస్తున్న వన్‌టౌన్ సీఐ వెంకటరావు

విజయనగరం క్రైమ్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు సూచించారు. శుక్రవారం స్థానిక భాష్యం స్కూల్‌లో మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్తుపదార్థాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి నేరస్తులుగా మారే ప్రమాదముందన్నారు. మత్తు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. అలాగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు దూరంగా ఉండాలని, రహదారి భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థినులందరూ తమ ఫోన్లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం విడుదల



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ తిరుపతిరావు

గుర్ల: మండలంలోని 24 సచివాలయాల పరిధిలో 600 ఎకరాలలో మొక్కజొన్న పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని ఏఓ ఎం.తిరుపతిరావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పురుగు మందులు పిచికారికి డ్రోన్‌లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ముద్దాడ కేశవరావు, వైఎస్సార్‌సీపీ నాయుకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, మంత్రి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చదువుపై దృష్టి సారించాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్టీసీసీ జిల్లా సమన్వయ అధికారి రామకృష్ణ, విద్యార్థులు

నెల్లిమర్ల రూరల్: విద్యార్థులు ప్రాథమిక స్థాయి చదువుపై దృష్టి సారిస్తే మంచి ఫలితాలు వస్తాయని సామాజిక పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి రామకృష్ణ అన్నారు. మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనత, పౌష్టికాహార లోపం, తదితర అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు అటువంటి ప్రయత్నాలు చేస్తే బాలికలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. అనంతరం బాల్యం చదువు కోసమేనని.. పెళ్లి కోసం కాదంటూ రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై బిందుసేద్యం పరికరాలు

జామి: సన్న, చిన్నకారు రైతులకు 90శాతం రాయితీపై ప్రభుత్వం బిందు సేద్య పరికరాలను అందిస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ మైక్రోఇరిగేషన్ పీడీ పీఎస్‌వీ లక్ష్మీనారయణ అన్నారు. మండలంలోని తానవరం గ్రామానికి చెందిన రైతు పి.రామారావు పొలంలో బిందుసేద్యం పరికరాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. మైక్రో ఇరిగేషన్ విధానంలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయవచ్చన్నారు. మామిడి, జీడిమామిడి, కొబ్బరి, ఆయిల్‌పాం, సపోట, జామ, చెరకు, కూరగాయాలు తదితర పంటల సాగుకు బిందుసేద్యం అనువుగా ఉంటుందన్నారు. ఈ విధానంలో ఎరువులు, మైక్రోన్యూట్రియంట్స్‌ను నీటి ద్వారా మొక్క మొదళ్లకు అందించవచ్చని, కూలీల ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. బిందు సేద్య పరికరాలు అవసరమైన రైతులు ఆర్‌బీకేలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

తుంపర, బిందుసేద్యం యూనిట్ పరిశీలన

వేపాడ: మండల కేంద్రం వేపాడలో ఆర్‌వీసీ ప్రసాద్‌కు చెందిన పొలంలో ఏర్పాటు చేసిన బిందు, తుంపర సేద్యం యూనిట్‌ను ఏపీఎంఐపీ పీడీ పీఎస్‌వీ లక్ష్మీనారాయణ శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న బిందు, తుంపర సేద్యం యూనిట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావాల్సిన రైతులు ఆర్‌బీకేలో పేర్లు నమోదు చేసుకోవాలనిన్నారు.